

# చైతన్యరథం

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

వసంతాల తెలుగుదేశం

Voice of the leader

డీజీపీ గారు, మీ పుంగనూరు అధికారులకు నాలుగు జతల ఖాకీ దుస్తులు పంపండి. లేకపోతే రాష్ట్రంలో మొత్తం పోలీసు శాఖను మూసేశారనుకుంటారు.



వాతావరణం

31° 24°-32° గాలిలో తేమ 86%

పొడిగానే ఉంటుంది

| బుధ | గురు | శుక్ర |
|---|---|---|
| 30° | 32° | 31° |

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



# చంద్రబాబు విజన్ భళా!

## డిజిటల్ టెక్నాలజీదే భవిష్యత్

ఢిల్లీలో జరుగుతున్న జి 20 సమావేశాలలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మరోసారి సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ అయ్యారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్న సమావేశంలో ప్రధాని నరేంద్రమోదీ నోట చంద్రబాబు గతంలోనే అనుసరించిన డిజిటల్ టెక్నాలజీ అంశం ప్రస్తావనకు రావటం విశేషం. ఆ సమావేశంలో ప్రధాని ప్రసంగాన్ని పరికిస్తే భవిష్యత్ దార్శనికునిగా మరోసారి చంద్రబాబు ఆవిష్కృతమయ్యారు. చంద్రబాబు సైతం తన ఆలోచనలను సమావేశంలో పాల్గొన్న ప్రముఖులతో పంచుకున్నారు. రానున్న 25 సంవత్సరాలలో భారతదేశాన్ని శక్తివంతంగా తీర్చిదిద్దుకునే దిశగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. తొలుత పారిశ్రామిక, తర్వాత ఐటీ విప్లవాలు వచ్చాయని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నాలెడ్జ్ రివల్యూషన్ చోటుచేసుకుందని చెప్పారు. నాలెడ్జ్‌లో భారతీయులు ఎంతో నిష్ణాతులని, వారిని సమర్థంగా వినియోగించుకునే దిశగా ప్రణాళిక రూపొందించుకుంటే భారతదేశం ప్రపంచంలో మొదటి లేదా రెండవ స్థానానికి చేరుకోగలదని ధీమా వ్యక్తం చేశారు. దేశానికి యువశక్తి బలమన్నారు. దేశంలోని మానవ వనరులను నాలెడ్జ్ ఎకానమీతో అనుసంధానం చేస్తే అద్భుత ఫలితాలు సాధించవచ్చని చంద్రబాబు చెప్పారు. ప్రధాని మోదీ, చంద్రబాబులు ఇరువురూ ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకోవటం ప్రాధాన్యం సంతరించుకున్నది. సమావేశం సందర్భంగా కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, నిర్మలా సీతారామన్‌తో పాటు ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబుతో తమ అనుభవాలను పంచుకున్నారు.

> “ చంద్రబాబు విజన్ దేశానికే తలమానికంగా మారింది. జి-20 అఖిలపక్ష సదస్సులో చంద్రబాబు మానస పుత్రిక డిజిటల్ నాలెడ్జ్ అంశాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. భారత్ భవిష్యత్ ప్రయాణంపై, వచ్చే 25 సంవత్సరాలకు అనువైన విజన్‌ను చంద్రబాబు వివరించారు.

LISTEN WATCH

### అభిప్రాయం

ప్రభుత్వ వేధింపుల కారణంగా పరిశ్రమలు తరలివెళ్ళి పోతున్నాయా?



| అవును | కాదు | చెప్పలేం |
|---|---|---|
| 87% | 9% | 4% |

రేపటి ప్రశ్న : జయహో బీసీ నినాదం టీడీపి నుంచి కాపీ కొట్టినట్టు భావిస్తున్నారా?

### చైతన్య దీపిక



పార్టీ! ఇన్ని అబద్ధాలా!?

## ఏపీలో హక్కుల హననం : టిడిపి ఎంపీలు

ఆంధ్రప్రదేశ్ లో రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులు హరించే విధంగా పాలన సాగుతున్నదని టిడిపి ఎంపి కనకమేడల రవీంద్రకుమార్ ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సైతం క్షీణించిపోతుందన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు అధ్యక్షతన సోమవారం ఢిల్లీలో పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. శీతాకాల సమావేశాలలో అనుసరించాల్సిన వ్యూహంపై చంద్రబాబు ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఎంపిలు కనకమేడల, రామ్మోహన్ నాయుడు విలేకరులతో మాట్లాడారు. కేంద్రం ఇచ్చిన నిధులను రాష్ట్రప్రభుత్వం పక్కదోవ పట్టిస్తున్నదని ఆరోపించారు. ఈ అంశంపై పార్లమెంట్ లో కేంద్రప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. పునర్విభజన చట్టం ప్రకారం రావాల్సిన నిధులు రాబట్టడంలోనూ ఏపి ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైల్వే జోన్, వెనుకబడిన ప్రాంతాలకు రావలసిన నిధులతో సహా పలు కీలక అంశాలను పార్లమెంట్‌లో టిడిపి సభ్యులు ప్రస్తావిస్తారని వెల్లడించారు. ఈ సమావేశంలో కేశినేని నాని, గల్లా జయదేవ్ పాల్గొన్నారు.

కొత్త సొబగులతో చైతన్యరథం

తెలుగులో తొలి మల్టీమీడియా ఈ-పత్రికగా చైతన్యరథం ఇప్పటి నుంచి మిమ్మల్ని ఆకట్టుకోబోతోంది. తెలుగుదేశం పార్టీ భావజాలాన్ని ప్రతి ఇంటికి చేర్చడంతో పాటు, వర్తమాన అంశాలను ఆసక్తికరంగా మీ ముందుకు తీసుకురావటానికి చైతన్యరథం అధునాతన సాంకేతిక సొబగులతో రూపుదిద్దుకుంది. కొత్త రూపురేఖలపై మీ సలహాలను, అభిప్రాయాలను info@chaitanyaratham.org కి పంపండి.

LISTEN MORE

రాష్ట్రీయం పేజీ 7



సేవలోనే మానవ జన్మ ధన్యం: రాష్ట్రపతి

ప్రజావాణి పేజీ 9



స్కిల్ డెవలప్‌మెంట్‌పై విషప్రచారం: పట్టాభి

జాతీయం పేజీ 11



గుజరాత్‌లో బీజేపీ జోరు, ఎగ్జిట్ పోల్స్ వెల్లడి

ప్రత్యేకం పేజీ 14




ఇది వైసీపీ గ్రామ సింహాల గర్జన : కాల్వ

చైతన్యరథం

https://www.telugudesam.org/

బీసీ సభ ఎందుకు నిర్వహిస్తున్నారో చెప్పాలి. ఎవరిని మోసగించడానికి ఈ కార్యక్రమం చేపట్టారు. వైసిపి పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోంది.

– కిడారి శ్రవణ్ కుమార్, మాజీ మంత్రి



ఆలోచించండి

ఆశాభావం

## విశాఖ తూర్పులో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి'

విశాఖ తూర్పు నియోజకవర్గ పరిధిలోని 20వ వార్డు పెద్దవాల్తేరు గ్రామంలో టిడిపి వార్డు అధ్యక్షుడు బైరెడ్డి పోతన్న రెడ్డి ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరాం హాజరయ్యారు. జగన్ ప్రభుత్వానికి త్వరలోనే పోయేకాలం దగ్గర పడిందని, టిడిపి గెలుపునకు కృషి చేయాలని ఆయన కోరారు.

డిమాండ్

## పేదలకు గృహాలు మంజూరు చేయాలి

విశాఖ జిల్లా, అనంతగిరి మండలంలోని గుమ్మకోట, గురుగుబిల్లి పంచాయతీ కేంద్రాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు బుజ్జిబాబు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి నిర్వహించారు. మాజీ మంత్రి కిడాల శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు పక్కా గృహాలు మంజూరు చేసిందని, నేటి ప్రభుత్వం కనీసం పేదలకు ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని విమర్శించారు.

పిలుపు

## చంద్రబాబును మళ్లీ సీఎం చేయాలి: కిమిడి

విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షుడు, చీపురుపల్లి ఇన్‌ఛార్జి కిమిడి నాగార్జునకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. గరివిడి మండలం గోల్లలపేట గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, యువత భవిష్యత్ బాగుండాలన్నా, ప్రజలు సమస్యలు లేకుండా సుఖసంతోషాలతో ఉండాలన్నా టీడీపీ అధికారంలోకి రావాలని, మళ్లీ చంద్రబాబును సీఎం చేయాలని ఈ సందర్భంగా కిమిడి నాగార్జున కోరారు.



# జగన్ పాలనలో అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నం

- వైసీపీ పాలనలో బీసీల అణచివేత
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

'రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నమయ్యాయి. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి జగన్ మూడున్నరేళ్ల పాలనలో రాష్ట్ర ప్రతిష్ట దిగజారిపోయింది' అని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. టెక్కలి, భగవాన్‌పురం ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. జగన్ పాలన ఈ రాష్ట్రానికి పట్టిన శని, మన ఖర్మ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో 52శాతం వెనుకబడిన తరగతులు ఉన్నా, బీసీలు అణిచివేతకు గురవుతున్నారని, వెనుకబడిన తరగతుల మధ్య వైసిపి ప్రభుత్వం విభేదాలు సృష్టిస్తోందన్నారు. బీసీ మంత్రులంతా ముఖ్యమంత్రి దగ్గర చేతులు కట్టుకొని నిల్చోవడం తప్ప, బీసీల గురించి మాట్లాడలేరన్నారు. రాష్ట్రంలో చేతివృత్తులు, కులవృత్తులను ఆదుకోవడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. 55 కార్పొరేషన్లు పెట్టి, ఏ ఒక్క కార్పొరేషన్‌కూ ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు, కార్పొరేషన్లు అలంకార ప్రాయంగా మారాయని తెలిపారు. బీసీలు ఆర్థిక, సామాజిక, రాజకీయంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

## వైసిపి ప్రభుత్వానికి మరో అవకాశం ఇవ్వకూడదు

వైసిపికి మరోసారి అధికారం ఇవ్వొద్దని, ఈసారి ఆ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజల గోడు పట్టించుకునే నాథుడే ఉండడని టీడీపీ శ్రీకాకుళం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పేర్కొన్నారు. శ్రీకాకుళంలోని గుడి వీధిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. సీఎం జగన్ అన్ని వర్గాల ప్రజలకు ఎన్నికల ముందు హామీలిచ్చేసి.. ఇప్పుడు పరదాల వెనుక వస్తున్నారని విమర్శించారు. టీడీపీ ఈ దఫా అధికారంలోకి రాకుంటే నష్టం వాటిల్లేది ప్రజలకేనని ఆమె చెప్పారు.

ఇదెక్కడి పాలన

### వైసీపీ సర్కారువి అసత్య ప్రచారాలు

అసత్య ప్రచారాలు, మోసపూరిత హామీలతో రాష్ట్ర ప్రజలను జగన్ మోసగిస్తున్నారని గుండ లక్ష్మీదేవి అన్నారు. నిత్యావసరాల నుంచి అన్ని ధరలు విపరీతంగా పెరిగి పోయానీ, పెట్రో ఉత్పత్తుల ధరలపై కేంద్రాన్ని నిలదీసే దమ్ము వైసిపికి లేదన్నారు.



## మూడున్నరేళ్లల్లో వినాశనం తప్ప అభివృద్ధి లేదు

జగన్ మూడున్నరేళ్ల పాలనలో అన్నిరంగాల్లో వినాశనం తప్ప అభివృద్ధి కనిపించలేదని, పరిశ్రమలు ఇతర రాష్ట్రాలకు తరలిపోవాల్సిన ఖర్మ పట్టిందని మాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి విమర్శించారు. శ్రీకాకుళం జిల్లా దీర్ఘాశిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'లో భాగంగా ఇంటింటికీ వెళ్లి వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. వైసీపీ పాలనపై ప్రజలు విసిగెత్తిపోయారన్నారు. పాదయాత్రలో జగన్ ఇచ్చిన హామీలను మరిచిపోయారని విమర్శించారు. ప్రత్యేక హోదా నుంచి సీపీఎస్ రద్దు, పెట్రోల్, డీజిల్, విద్యుత్, ఆర్టీసీ చార్జీలను పెంచి అన్ని వర్గాలను మోసం చేశారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని ఓడించి చంద్రబాబును మళ్లీ సీఎంగా చేస్తే అన్నివర్గాల ప్రజలు ఆనందంగా ఉంటారని పేర్కొన్నారు. రచ్చబండ వద్ద సమావేశం నిర్వహించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.



LISTEN

రాజానగరం నియోజకవర్గం చీపురుమిల్లి గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమం జరిగింది. మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. ఇదేమిటని ప్రశ్నించిన వారిపై దాడులు, కేసులు. అవినీతి పాలనకు వీడ్కోలు పలికితేనే రాష్ట్రానికి విముక్తి.

-తోట సీతారామలక్ష్మి, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు

అక్రమాలు

ఆందోళన

## బీసీలపై పెరిగిన దాడులు: యనమల కృష్ణుడు

వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీలపై దాడులు, దౌర్జన్యాలు తప్ప బీసీలకు ఒరిగిందేమి లేదని తుని టీడీపీ ఇన్‌చార్జ్ యనమల కృష్ణుడు అన్నారు. 'ఇదేం ఖర్మ మన బీసీ'లకు కార్యక్రమంలో భాగంగా తుని మండల టీడిపి బిసి కమిటీ నాయకులు, కార్యకర్తలతో నిరసన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తుని పట్టణ, మండల బీసీ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరసన

## రాజోలులో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై నిరసన

వైసిపి పాలనలో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు ధ్వజమెత్తారు. బీసీల సాధికార సభ్యుల ఆధ్వర్యంలో రాజోలు డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో కాండ్రేగుల సత్యనారాయణ, చెల్లింగి సత్యనారాయణ, పిల్లి శ్రీరామ్మూర్తి, రుద్రరాజు వెంకట రామరాజు, మానుకొండ దుర్గా ప్రసాద్, కాండ్రేగుల రాము, ఎం. సత్యవరప్రసాద్ పాల్గొన్నారు.

పోరాటం

## మండపేటలో బీసీ నేతల ఆందోళన

వైసిపి పాలనలో బిసిలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని మండపేట నియోజకవర్గ బిసి నాయకులు అన్నారు. బిసి సాధికార సమితి ఆధ్వర్యంలో మండపేట మండల తహసీల్దార్‌కు బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై తెలుగుదేశం పార్టీ తరపున వినతిపత్రం సమర్పించారు. కాశిన కాశీ విశ్వనాథం, బండి గోవిందు, పసలపూడి శ్రీనివాస్, నెల్లిపూడి సత్యనారాయణ శంకు హరిశివరామ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వ పాలనలో మరింత వెనుకబడిన బీసీలు

-మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు
-తహసీల్దార్‌కు వినతి పత్రం

వైసిపి ప్రభుత్వంలో బలహీన వర్గాలు వెనుకబడి పోయాయని మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. బీసీ సాధికార సభ్యుల ఆధ్వర్యంలో రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై సఖినేటిపల్లి తహసీల్దార్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో చెల్లింగి సత్యనారాయణ, రుద్రరాజు వెంకటరామ రాజు, తాడి సత్యనారాయణ, కవురు శ్రీనివాస్, అంతర్వేది పాలెం పుల్లయ్య సర్పంచ్ చెల్లుబోయిన హెలీనా హరికృష్ణ, సర్పంచ్ ముదునూరి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.



LISTEN

తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, చెల్లింగి జగన్, చాగంటి స్వామి, చెల్లింగి లీలా మోహన్ కృష్ణ, కడలి వెంకటరత్నం, బొక్కా గోవింద్, పితాని సూరిబాబు తదితరులు

## వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి, వ్యవస్థలన్నీ సర్వనాశనం

వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, వ్యవస్థలన్నీ సర్వనాశనమై పోయాయని పోలవరం నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. సోమవారం బుట్టాయగూడెం మండలంలో చేపట్టిన "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్ళి వైసీపీ అరాచక పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని నమోదు చేసుకున్నారు. అరాచక పాలనపై తమ పోరాటానికి మద్దతుగా 9261292612కు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు.

కొత్త ఉత్సాహం

## తహసీల్దార్‌కు వినతి

మూడున్నరేళ్లుగా వైసిపి పాలనలో బీసీలకు జరుగు తున్న అన్యాయాలపై "ఇదేం ఖర్మ" పేరుతో బీసీ సెల్, టి నర్సాపురం మండల పార్టీ అధ్యక్షుడు నాయుడు రామకృష్ణారావు గౌడ్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి ఎమ్మార్వోకు వినతి పత్రం ఇచ్చారు.

ఆవేదన

## ధాన్యం కొనుగోలంతా అస్తవ్యస్తం రైతుల ఆందోళన

అమలాపురం పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' అని బీసీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలకు జగన్ ప్రభుత్వంలో మూడున్నరేళ్లుగా తీవ్ర అన్యాయం జరుగుతున్నది. సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించడం, స్థానిక సంస్థల రిజర్వేషన్లు తగ్గించడం, 56 బీసీ కార్పొరేషన్‌లకు నిధులు ఇవ్వకపోవడం, అన్నింటా అన్యాయం జరిగిందన్నారు. కార్యక్రమంలో అల్లాడి స్వామి నాయుడు, పెచ్చెట్టి విజయలక్ష్మి, కర్రి రామస్వామి, తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.



LISTEN

'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమంలో తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, అనపర్తి నాయకులు

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/

వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమ పథకాలన్నీ రద్దు చేసి ముస్లింలకు తీరని అన్యాయం చేసింది. ఫలితంగా ముస్లింలు రోడ్డెక్కి నిరసన తెలపాల్సిన పరిస్థితి ఏర్పడింది.
- రావి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే



# ఏ.కొండూరును ఎవరూ పట్టించుకోరు నీరు లేక తండాల కన్నీరు

నిరుపయోగంగా

వందల సంఖ్యలో కిడ్నీ బాధితులు. పదుల సంఖ్యలో మృతులతో అల్లాడుతున్న తిరువూరు నియోజకవర్గంలోని ఏ.కొండూరును పట్టించుకునేవారు కరువయ్యారు. రాజధాని విజయవాడకు దగ్గరి ప్రాంతమే అయినా ఇక్కడి తండాల వారికి సురక్షిత మంచినీరు దొరకడం లేదు. చెంతనే కృష్ణానది ఉన్నా దాహార్తి తీరట్లేదు. ఫలితంగా కిడ్నీ వ్యాధులతో చాలామంది ప్రాణాలు కోల్పోయారు. ఇక్కడి గ్రామాలకు రూ.27 కోట్లతో కృష్ణా జలాలను అందించే ప్రాజెక్టు ఏళ్లు గడుస్తున్నా ముందుకు కదలని పరిస్థితి. ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన ఈ ప్రతిపాదనల మొత్తం ఇప్పుడు రూ.38 కోట్లకు చేరంది. ప్రాజెక్టు కాలపరిమితి కూడా పెరిగింది. తాజాగా ఈ ప్రాజెక్టుకు టెండర్లు పిలవడానికి ఆరు నెలల సమయం పడుతుందని ప్రజా ప్రతినిధులు చెబుతున్నారు. టెండర్లకే ఆరు నెలలు పడితే ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తారోనని ఏ.కొండూరు తండా బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు అందు బాటులోకి వచ్చేలోపు రూ.6 కోట్లతో ట్యాంకులకు నీటిని సరఫరా చేస్తామన్న ప్రజాప్రతినిధుల హామీలు నీటి మూటలే అయ్యాయని గిరిజనులు చెబుతున్నారు.

నిరుత్సాహంగా

## పరిపాలనా అనుమతులొచ్చినా

రూ.38 కోట్లతో మంచినీటి ప్రాజెక్టు నిర్మాణానికి పరిపాలనా అనుమతులు వచ్చేశాయి. టెండర్లకే ఆరు నెలల సమయం పడితే, ఇక ప్రాజెక్టును ఎప్పటికి పూర్తిచేస్తారని గిరిజన తండాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



LISTEN

బీసీల సమస్యలు పరిష్కరించాలంటూ సోమవారం తిరువూరు నియోజకవర్గంలోని ఏ.కొండూరు తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న టీడీపీ నేతలు శేషగిరిరావు, శ్రీను, శంకర్, హుస్సేన్ తదితరులు



LISTEN

ఎంపీ కేశినేని నాని ఆదేశాల మేరకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 41వ డివిజన్‌లో టీడీపీ నాయకులు సోమవారం 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు.

విషాదం

## వేమూరు వద్ద రోడ్డు ప్రమాదం.. నలుగురు అయ్యప్ప భక్తుల మృతి

గుంటూరు జిల్లా వేమూరు మండలం జంపని దగ్గర సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. టాటాఏస్ వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. నలుగురు అయ్యప్ప భక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, 16 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను పలు ఆసుపత్రులకు తరలించారు. వివరాల్లోకి వెళితే.. కృష్ణాజిల్లాలోని కృత్తివెన్ను మండలం నూలుపూడి గ్రామానికి చెందిన 23 మంది అయ్యప్ప భక్తులు శబరిమల వెళ్లి దీక్ష ముగించుకుని తిరిగి వస్తున్నారు. తెనాలిలో రైలు దిగి అక్కడి నుంచి టాటాఏస్ వాహనంలో నూలుపూడి బయల్దేరారు. నిద్రమత్తులోకి దిగిన డ్రైవర్ రోడ్డు పక్కనే ఉన్న పోలీసు హెచ్చరిక బోర్డును ఢీకొట్టాడు. దీంతో వాహనం పల్టీలు కొడుతూ బోల్తా పడింది. గాయాలైన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, కృత్తివెన్ను మండలం నూలుపూడిలో విషాదఛాయలు అలముకున్నాయి. అయ్యప్ప దర్శనానికి వెళ్లి విగతజీవులుగా తిరిగి వచ్చిన వారిని చూసి బంధువులు కన్నీటిపర్యంతమయ్యారు.

సంక్షిప్తం

నిరసన

## గిట్టుబాటు ధర కల్పించాలంటూ ధర్నా

రైతులకు గిట్టుబాటు ధర అందట్లేదంటూ కృష్ణాజిల్లాలోని బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలో తెలుగు మండల రైతు కమిటీ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు సోమవారం ధర్నా నిర్వహించారు. తెలుగు రైతు కమిటీ జిల్లా ఉపాధ్యక్షుడు మొవ్వ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ధర్నాలో గన్నవరం ఇన్‌చార్జి బచ్చుల అర్జునుడు పాల్గొని సంఘీభావం తెలిపారు. గిట్టుబాటు ధర కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆవేదన

## త్వరలోనే వైసీపీకి గుణపాఠం: శావల దేవదత్

ఏ.కొండూరు మండలం రేపూడి గ్రామంలో సోమవారం 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమం నిర్వహించారు. తిరువూరు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శావల దేవదత్ ఆధ్వర్యంలోని టిడిపి నేతలు దళితవాడలో ఉన్న ఇంటింటికీ వెళ్లి వైసిపి పాలనలో గ్రామస్థులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ఎవరూ అధైర్య పడొద్దన్నారు.

ఆందోళన

## సంక్షేమం పేరుచెప్పి అన్నీ మోసాలే

సంక్షేమం మాటున సర్కారు చేస్తున్న మోసాన్ని ప్రజలు గమనించాలని టీడీపీ మచిలీపట్నం రూరల్ అధ్యక్షుడు కుంచె నాని పేర్కొన్నారు. 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' నిరసన కార్యక్రమం సోమవారం జరిగింది. ఇంటింటికీ వెళ్లి గత మూడున్నరేళ్లలో ఎదుర్కొన్న సమస్యలను లిఖితపూర్వకంగా నమోదు చేసుకున్నారు. టీడీపీతో కలిసి పోరాడేందుకు 9261292612 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని కోరారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



కరెంటు, ఆర్టీసీ ఛార్జీలు, ఇంటి పన్నులు, పెట్రో ఉత్పత్తులు, అధిక ధరలంటూ అన్ని రకాలుగా దోపిడీ చేస్తున్నారు. ఒక్క అవకాశం అని ఓట్లేసిన జనాన్ని మోసగిస్తున్నారు.
– పాశం సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే

భావ్యం కాదు

ఆరోపణ

## ప్రతి ఒక్కరిపై దాడి చేయడమే కోటంరెడ్డి పని

విమర్శించే ప్రతి ఒక్కరిపై దాడి చేయడమే నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని టిడిపి నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ అన్నారు. కోటంరెడ్డి ఇలాంటివి మానుకోవాలని ఆయన హితవు పలికారు. అల్లా బక్షు అనే టిడిపి కార్యకర్త నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేను విమర్శించారని, అందుకే అతనిని చంపేందుకు ప్రయత్నించారన్నారు.

ఆగ్రహం

## ఉడత బెదిరింపులకు భయపడం

'మీ ఉడత బెదిరింపులకు భయపడేది లేదని టిడిపి నెల్లూరు జిల్లా, కోవూరు నియోజకవర్గ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని మోడేగుంటలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'లో ఆయన పాల్గొన్నారు. సమస్యలు చెప్పిన మహిళను ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి భయపెట్టడం తగదని, సమస్యల్ని పరిష్కరించాలని కోరారు.

ఎలా ఉండాలి

## రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన జగన్

ఏపీని అప్పుల కుప్పగా మార్చిన ఘనత జగన్‌దేనని ఎర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ఆరోపించారు. మండలంలోని తిమ్మాపురం, హసనాబాద్, కటకానిపల్లె, రామచంద్రకోట గ్రామాల్లో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. దళిత కాలనీల్లో ప్రతి ఇంటికీ వెళ్లి బడుగు, బలహీన వర్గాలకు జరిగిన అన్యాయాన్ని వివరించారు.



LISTEN

'ఇదేం ఖర్మ – మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా మూదన్నగారిపల్లి గ్రామంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

# రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాలి

ఆశాభావం

రాష్ట్రంలో సైకో పాలన పోయి, సైకిల్ పాలన రావాలని టిడిపి గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. మూడున్నర సంవత్సరాలలో ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నిలువునా ముంచేశారన్నారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా కంభం మండలం ఎల్.కోట గ్రామంలో ఆయన పర్యటించారు. టిడిపి మహిళలు మంగళహారతులతో, నాయకులు పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అశోక్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రజావ్యతిరేక పాలనపై కరపత్రాలు అందజేశారు. ప్రజల అభిప్రాయాన్ని లిఖితపూర్వకంగా రాసుకుని, మొబైల్స్ నుంచి 9261292612 నెంబరుకు మిస్డ్‌కాల్ ఇచ్చారు. మూడున్నర సంవత్సరాలుగా జగన్ రాష్ట్రాన్ని ముంచారని, అవినీతి దాహానికి రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు కూడా జగన్ ట్యాక్స్ భయంతో ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్నాయని విమర్శించారు. ఇక్కడ యువతకు ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాలకు వలసలు పోతున్నారని తెలిపారు. 'మన రాష్ట్రానికి ఇదేమి ఖర్మ' అని యువత ఆవేదన వ్యక్తం చేస్తోందనీ, రానున్న ఎన్నికల్లో టిడిపిని గెలిపించి, చంద్రబాబును సీఎం చేయడం ఖాయమన్నారు.

దౌర్జన్యం

### కడప పాలన గుర్తుకొస్తోంది

'సంక్షేమాలు కార్యక్రమాలు ఆపేస్తాం, పింఛన్లు, ఉద్యోగాలు పీకేస్తాం' అంటూ వైసీపీ నాయకులు ప్రజలను బెదిరించడం చూస్తోంటే కడప పాలన గుర్తుకు వస్తోందని అశోక్ రెడ్డి అన్నారు. బాధితుల పక్షాన నిలుస్తామన్నారు.



LISTEN

బీసీల అణచివేతే లక్ష్యంగా సాగుతున్న జగన్ పాలనపై ఇదేం ఖర్మ బీసీలకు అంటూ కనిగిరి తహసీల్దార్ కార్యాలయంలో నిరసన తెలుపుతున్న మాజీ ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు

## జగన్ సీఎం కావడమే రాష్ట్రానికి పట్టిన ఖర్మ

జగన్ ముఖ్యమంత్రి కావడమే ఈ రాష్ట్రానికి పట్టిన ఖర్మని వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ధ్వజమెత్తారు. 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' సందర్భంగా నెల్లూరు జిల్లా, సైదాపురం మండలంలోని తురిమెర్లలో తొలుత ర్యాలీ నిర్వహించి ఇంటింటికి తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు డక్కిలి మండలం ఆల్తూరుపాడు వద్ద రూ.450కోట్ల అంచనాలతో రిజర్వాయర్ పనులు మొదలు పెట్టామన్నారు. జగన్ సీఎం అయ్యాక కాంట్రాక్టర్లు మారుతున్నారే తప్ప ఆ రిజర్వాయరు నిర్మాణం పూర్తి కావడం లేదని పేర్కొన్నారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/

అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు దాటినా సీమ ప్రజలకు చేసిందేమీ లేదు. కేవలం ప్రజల దృష్టి మరల్చేందుకే వైసీపీ నేతలు 'రాయలసీమ గర్జన' నాటకాలు ఆడుతున్నారు.

– భూమా అఖిలప్రియ, మాజీ మంత్రి



## సంక్షిప్తంగా..

ఆగ్రహం

### ధర్మవరంలో 'ఇదేం ఖర్మ రాష్ట్రానికి..'

'ఇదేం ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమం సోమవారం ధర్మవరం పట్టణంలోని 5, 6 వార్డుల్లో జరిగింది. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జి పరిటాల శ్రీరామ్ ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ ధరలను భారీగా పెంచి సామాన్యుల నడ్డి విరుస్తున్నారన్నారు. వైసీపీ నేతల అరాచకాలను వివరించారు.

ఆందోళన

### అన్నింటా బీసీలకు మొండిచెయ్యి చూపారు : టీడీపీ

'ఇదేం ఖర్మ బీసీలకు' కార్యక్రమంలో భాగంగా సోమవారం అన్నమయ్య జిల్లాలోని తంబళ్లపల్లె నియోజకవర్గం పెద్దమండ్యం మండల టీడీపీ అధ్యక్షుడు జి.వెంకటరమణ అధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాలు, దాడులు, బీసీ సంక్షేమ పథకాలు, సబ్‌ప్లాన్ నిధులు, కుల, చేతి వృత్తుల వారికి మొండిచెయ్యి చూపిస్తున్న ప్రభుత్వ విధానాలను ఆ వినతిపత్రంలో వివరించారు.

ఆవేదన

### జగనన్న ఇళ్లు ఎప్పటికి పూర్తిచేస్తారో

జగనన్న ఇళ్ల నిర్మాణాల వ్యయాన్ని పెంచాలని ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం సీపీఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగనన్న ఇళ్లలో ఆశించిన స్థాయిలో పురోగతి లేదన్నారు. కనీసం ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చే రూ.1.80 లక్షలు సరిపోక ఇళ్ల లబ్ధిదారులు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.



LISTEN

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సోమవారం ఉదయం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఈవో ధర్మారెడ్డి, పలువురు అర్చకులు ఆమెకు ఘన స్వాగతం పలికారు.

గుర్తింపు

### అనంతపురం యువకుడికి అరుదైన పురస్కారం

అనంతపురం యువకుడి ప్రతిభను ఐక్యరాజ్య సమితి గుర్తించింది. ఇప్పటికే పలు అవార్డులు దక్కించుకున్న అనంతపురం జిల్లా పుట్లూరు మండలం కందికాపుల గ్రామానికి చెందిన భరత్ ఢిల్లీలోని ఐక్యరాజ్య సమితి కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో 'యువ పురస్కారం' అందుకున్నారు. ఐక్యరాజ్య సమితి జనరల్ సెక్రటరీ నుంచి ఈ అవార్డు తీసుకున్నారు. ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా యువజన అధికారిగా ఆయన విధులు నిర్వహిస్తున్నారు. ఈ పురస్కారం అందుకున్న తొలి తెలుగు యువకుడు భరత్.

# పాఠశాలలకు సెలవులు, పరీక్షల రద్దు 'సీమ గర్జన'లో వైసీపీ ఓవరాక్షన్

**700 ఆర్టీసీ బస్సులు కాకుండా ప్రైవేట్ బస్సులు కూడా.. కర్నూలులో భారీ ఆంక్షలతో జనం అవస్థలు**

పాఠశాలలకు సెలవులు ప్రకటించమని ఒత్తిడి చేశారు. ప్రైవేట్ పాఠశాలల నుంచి బస్సులన్నీ పంపి తీరాల్సిందేనని హుకుం విధించారు. ఏకంగా విద్యార్థుల పరీక్షలనే వాయిదా వేయించారు. దుకాణాలు మూసి సభకు రావాలని వ్యాపారులకు ఆదేశాలు జారీ చేశారు. కర్నూలులో వైసీపీ రాయలసీమ గర్జన తీరిది. సీఎం జగన్ వస్తున్నారని, ఎలాగైనా జనంతో సభా ప్రాంగణాన్ని ముంచేయాలనుకున్న స్థానిక వైసీపీ నాయకులు విద్యార్థుల పరీక్షలకు కూడా అడ్డు తగిలారు. కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాల నుంచి దాదాపు 700 బస్సులను తెప్పించుకున్న వైసీపీ నాయకులు అవి చాలక ప్రైవేట్ స్కూల్ బస్సులపైనా పడ్డారు. ఉదయం 6 గంటల నుంచే నగరంలో ట్రాఫిక్ ఆంక్షలను విధించారు. ఫలితంగా ఉద్యోగాలు, పాఠశాలలకు వెళ్లాల్సిన వారంతా అనేక ఇబ్బందులు పడ్డారు. ఆనంద్ థియేటర్ ఎదురుగా ఉండే హంద్రీ వంతెనపైకి కేవలం ఆసుపత్రికి వెళ్లే అత్యవసర వాహనాలు, అంబులెన్సులకు మాత్రమే అవకాశం కల్పించడంతో సాధారణ ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. సామాన్యులను అడ్డు పెట్టనివ్వలేదు.

మండిపాటు

### తల్లిదండ్రుల ఆగ్రహం

రాయలసీమ గర్జన ఉందంటూ కర్నూలులో ప్రైవేట్ స్కూళ్లకు సెలవులు ప్రకటించడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఎం సభ ఉంటే స్కూళ్లకు సెలవులు ఎందుకని ప్రశ్నించారు.




LISTEN

రాష్ట్రంలో బీసీల అణచివేతకు నిరసనగా సోమవారం శ్రీకాళహస్తి తహసీల్దార్ కార్యాలయం వద్ద టీడీపీ నిరసన

# రాష్ట్రీయం



"శాంతి భద్రతలు లోపించాయి. అధికారం అండతో చేస్తున్న అరాచకాలు ఆపకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయి. ప్రజా వ్యతిరేకతలో వైసీపీ సర్కార్ కొట్టుకుపోవడం ఖాయం.
- నారా లోకేశ్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి





LISTEN

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఢిల్లీలో సోమవారం జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొన్న గల్లా జయదేవ్, రవీంద్రకుమార్, రామ్మోహన్ నాయుడు, కేశినాని నాని.

అలజడి

## అసలు రైతులను మోసం చేసే కుట్ర

కోట్ల విలువైన భూములను జనామీల పేర్లపై ఎక్కించుకుంటూ అసలు రైతుల్ని మోసం చేసే కుట్ర జరుగుతోందని టిడిపి నేతలు రావూరి రాధాకృష్ణమనాయుడు, గుమ్మడి రాజా యాదవ్, మావిళ్లపల్లి శ్రీనివాసులు నాయుడు ఆరోపించారు. వెంకటాచలంలో సోమవారం వారు మీడియాతో మాట్లాడారు. సీతమ్మ చలివేంద్రం భూముల విషయంలో సోమిరెడ్డి కుటుంబపై ఆరోపణలు చేసే వారు అయ్యప్పగుడిలో ప్రమాణానికి సిద్ధమా అని సవాల్ విసిరారు.

చేసి తీరతాం

## జగన్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం: ఎమ్మెల్యే భవానీ

జీసీలకు ఇచ్చిన హామీలను నేరవేర్చకుండా మోసం చేసిన వైసిపి ప్రభుత్వాన్ని గద్దెదింపడానికి జీసీలు సిద్ధంగా ఉన్నారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీ శ్రీనివాస్ అన్నారు. 'ఇదేం ఖర్మ జీసీ'లకు అనే నినాదంతో సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భవాని మాట్లాడుతూ జీసీలకు ఏదో చేసేశామని డబ్బా కొట్టుకుంటున్న వైసిపి ప్రభుత్వం మాటలు నమ్మే పరిస్థితుల్లో జీసీలు లేరన్నారు. జగన్ ప్రభుత్వం చెప్పే అబద్ధాలు, బూటకపు ప్రచారాన్ని ఎవరూ పట్టించుకోరని చెప్పారు. గతంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం జీసీలకు విద్య, ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తే, వైసిపి ప్రభుత్వం వాటిని తుంగలో తొక్కిందని దుయ్యబట్టారు.

తిరుపతిలో ద్రౌపది ముర్ము

# సేవతోనే మానవ జన్మ ధన్యం: రాష్ట్రపతి

ఐపీఎస్, ఐఏఎస్‌లు గ్రామాలను దత్తత తీసుకోవాలి
దేశాభివృద్ధికి ఎటువంటి పథకాలు కావాలో శోధించాలి

"సర్వశ్రేష్టమైన మనుషులమై ఉండి. మీ కోసం మాత్రమే మీరు జీవించకండి, జంతువులు కూడా అలాగే జీవిస్తుంటాయి, మన కోసమే జీవిస్తే ఏం జీవితం, ఇతరుల కోసం జీవించినపుడే సరైనది అవుతుంది. మీరు ఎదగండి, వెనక్కు చూడండి, వెనుకబడిన వారు ఎందుకు అలా ఉన్నారో తెలుసుకుని వారినీ ముందుకు తీసుకువెళ్లటానికి కృషి చేయండి" అంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉద్బోధించారు. ఏపీ పర్యటనకు వచ్చిన రాష్ట్రపతి సోమవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం తిరుపతిలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్లు వారి వారి గ్రామాలను దత్తత తీసుకుని, ఒకటి రెండు రోజులు రాత్రుల్లో అక్కడే ఉండాలని, మహిళలతో, పిల్లలతో, పురుషులతో మాట్లాడి ప్రభుత్వ పథకాలు వారి వద్దకు చేరుతున్నాయా? లేదా? తెలుసుకోవాలని సూచించారు. దేశ అభివృద్ధికి ఇంకా ఎలాంటి పథకాలు కావాలి, పిల్లలకు ఉన్న స్కీములు సరిగ్గా ఉన్నాయా? మార్పులు చేయాలా? తెలుసుకుని కలెక్టర్‌కు నివేదికలు ఇవ్వాలని కోరారు. రోజురోజుకు కాలుష్యం పెరుగుతుతుందని కిచెన్ గార్డెన్‌ల ద్వారా పచ్చదనాన్ని పెంచాలని ద్రౌపదీ ముర్ము అన్నారు. ఆడ, మగబిడ్డల మధ్య భేదం చూపకూడదని, ఇద్దరికీ సమానంగా ధైర్యాన్ని, అవకాశాలను కల్పించాలని వివరించారు. తక్కువ చదువుకున్నామనే భావన వద్దని, అన్నిటికీ చదువు ముఖ్యం కాదని చెప్పారు. గ్రామాల్లో నాటు మందులు తయారు చేసే వారు ఎంబీబీఎస్ చదవకపోవచ్చు, అయితే వారి వైద్యంలో ఎంతో నాణ్యత ఉంటుందన్నారు. గతంలో మహిళలు బ్యాంకులకు, కలెక్టరేట్‌లకు వెళ్లటానికి కూడా భయపడేవారని, స్వయం సహాయక బృందాల వల్ల కలిసి చేసే ప్రయాణంతో వారికి ధైర్యం వచ్చిందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు.



ఇదేం ఖర్మ

## ఆంక్షలతో రైతులకు అవస్థలు: బచ్చుల

ధాన్యం కొనుగోలు ఆంక్షలతో రైతులు అవస్థలు పడుతున్నారని ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు అన్నారు. 'ఇదేం ఖర్మ మన రైతులకు' కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో ముతక రకం ధాన్యం దిగుబడి 5.5 లక్షల టన్నులు ఉండగా, ఇప్పటివరకు కొనుగోలు చేసింది 25 వేల టన్నులు మాత్రమేనని అన్నారు. ఆర్బీకే కేంద్రాల్లో పనిచేసే సాంకేతిక సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన లేకపోవడం వల్ల రైతులు పండించిన ధాన్యం ఏ రకం వరి వంగడం, ఎంత మేర ధర నిర్ణయించాలో తెలియని దుస్థితి నెలకొందని అన్నారు.

# 'సీమగర్జన'కు వ్యతిరేకంగా వినూత్న నిరసన

కర్నూలులో జరిగిన సీమ గర్జన'కు వ్యతిరేకంగా తెలుగు యువత ఆధ్వర్యంలో కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్న నిరసన చేపట్టారు. పరిశ్రమలు ఎక్కడ?, సాగునీటి ప్రాజెక్టులు ఎక్కడ? రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ? అని ప్రశ్నించారు. అమరావతిలోనే హైకోర్టు ఉండాలని, కర్నూలులో న్యాయ రాజధాని అంటూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు టి.మహేశ్ నాయుడు, తెలుగు యువత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



LISTEN

కర్నూలు టీడిపి కార్యాలయంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న పార్టీ శ్రేణులు

# సంపాదకీయం

పార్టీ పాటలు

https://www.telugudesam.org/

ఆ సంవత్సరం ఈ రోజు

1956  డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి. భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ ప్రజల హృదయాలలో నిలిచారు.

40 వసంతాల తెలుగుదేశం

# చైతన్యరథం

మంగళవారం, 6 డిసెంబర్ 2022

1923 100 2023

పుట్టినరోజు

ఎన్ టి రామారావు



శ్రీశైలం కుడి కాలువ నిర్మించి కర్నూలు, కడప జిల్లాలలో లక్షా 90 వేల ఎకరాలకు సాగు నీరు అందించిన రైతు బాంధవుడు టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు

## ఇక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వంతు

అన్ని వర్గాల ప్రజలతో చెలగాటమాడుతున్న జగన్ సర్కార్ కన్ను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులపై పడింది. వారిని ఇంటికి సాగనంపేందుకు పథకాలు రచిస్తున్నది. ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా జగన్ నోటికి వచ్చిన హామీలు ఇచ్చారు. అధికారంలోకి వస్తే అది చేస్తాం. ఇది చేస్తాం. అంటూ నమ్మబలికారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించడం ఆ హామీలలో ఒకటి. ఇప్పుడేమో ఉన్న ఉద్యోగులకు ఎసరు పెట్టే ప్లాన్ అమలు చేయబోతున్నారు. 50 వేల మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వీడ్కోలు పలికారు. ఇంతటితో ఆగకుండా మరో 2.50 లక్షల మంది ఉద్యోగాలు ఊడబెరికేందుకు రంగం సిద్ధం చేశారు. మొదటగా పదేళ్ల సర్వీసులోపు ఉన్న వారిపై వేటు వేయాలని యోచిస్తున్నారు. ఇలా అంచలంచెలుగా, శాఖల వారీగా వారిని రోడ్డున పడేసేందుకు తుది నిర్ణయం తీసుకున్నారు.
ఇందుకు ఒక్క శాఖను కూడా మినహాయింపు అవకాశం కనిపించడం లేదు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం, పంచాయతీలు, మున్సిపల్ శాఖలో అదనంగా ఉన్న ఉద్యోగులను ఇంటికి పంపాలని జగన్ ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుంది. ఈ రెండున్నర లక్షల మందినే కాకుండా ప్రస్తుతం వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న లక్షన్నర ఉద్యోగాలను కూడా భర్తీ చేసే యోచనలో ప్రభుత్వం లేదు. దీనిపై ఉద్యోగ సంఘాలు గగ్గోలు పెడుతున్నాయి. ఇనుపతెరలు వెనక కూర్చుని ఉండే ప్రభుత్వాధినేతకు వీరి మొర ఎలా చేరుతుంది. కోర్టుల ఉత్తర్వులనే ఖాతరు చేయని ముఖ్యమంత్రి వీటిని పట్టించుకుంటారా? ప్రజల కోసమే మేమున్నామని చెప్పుకునే ముఖ్యమంత్రికి ఈ ఉద్యోగులు ప్రజలుగా కనిపించడం లేదేమో మరి.

## సమస్యలపై నిలదీస్తే పెన్షన్లు కట్


ఎన్నికల తంత్రంలో భాగంగా వైసిపి ప్రభుత్వం ఆర్భాటంగా గడపగడపకు కార్యక్రమం మొదలుపెట్టి అభాసు పాలైంది. నిరసనలు ఎదురు కావడంతో వైసీపీ నేతలు నెత్తినోరు బాదుకుంటూ ఎన్నికల సంగతి సరే, ప్రజలకు ఎదురుపడితే ఎటువంటి పరిణామాలు సంభవిస్తాయోనని మొహం చాటేయడం మొదలుపెట్టారు. ఇదిలా ఉండగా, గడపగడపకు కార్యక్రమంలో సమస్యలపై వైసీపీ నేతలను నిలదీసిన చాలామంది పెన్షన్లను నిలిపివేశారు. దీనిపై సచివాలయ సిబ్బందిని ప్రశ్నిస్తే మాదేమీ లేదు, అంతా ఎమ్మెల్యేల చలవంటూ చేతులు ఎత్తేస్తున్నారు. వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు ఇచ్చే ఈ సామాజిక పెన్షన్లు నిలిపేయటం వంటి పాపాలు కూడా ఎన్నికల తంత్రంలో భాగమేనేమో పాలకులే చెప్పాలి.

# రాయలసీమ సమగ్రాభివృద్ధికి టీడీపీ 30 అంశాల డిక్లరేషన్




గురజాల మాల్యాద్రి

రాయలసీమ సమగ్రాభివృద్ధికి టీడీపీ 30 అంశాలతో తిరుపతి సదస్సులో ఒక డిక్లరేషన్ రూపొందించింది. వాటిలో ఎన్నో అంశాలను తెలుగుదేశం అమలు జరిపింది. అన్ని అంశాలు అమలు జరిగితే రాయలసీమ రతనాలసీమగా మారుతుందనడంలో సందేహం లేదు. ప్రస్తుత ప్రభుత్వం తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు అసంబద్ధమైన వాదనలు తెరమీదకు తీసుకువచ్చింది. హై కోర్టు ఏర్పాటు, శ్రీబాగ్ ఒప్పందం వంటి వాటిని ముందుకు తీసుకువచ్చి ప్రాంతీయ, కులచిచ్చుతో పబ్బం గడుపుకుంటుంది. టీడిపి రూపొందించిన డిక్లరేషన్‌లో ప్రధాన



అంశాలను పరిశీలిస్తే సీమాభివృద్ధిలో వాటి ఆవశ్యకత ఎంతవున్నదనే విషయం అవగతం అవుతుంది. కృష్ణ రివర్ మేనేజ్మెంట్ బోర్డ్ కేంద్ర కార్యాలయాన్ని కర్నూలుకు తరలించడం, రాయలసీమ సాగు, త్రాగునీటి ప్రాజెక్టులకు కనీసం రూ.15 వేల కోట్లు కేటాయింపు, పారిశ్రామిక ప్రగతి, బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ, హై కోర్టు బెంచ్, విశ్వవిద్యాలయాలు, టీటీడీ బోర్డులలో సామాజిక సమతుల్యం వంటివి డిక్లరేషన్‌లో ప్రధానంగా ఉన్నాయి. అన్నమయ్య డ్యామ్ ధ్వంసం కావడానికి కారణమైన ఇసుక మాఫియాపై చర్య తీసుకోవాలనేది టిడిపి డిమాండ్. అనంత-అమరావతి ఎక్స్‌ప్రెస్ వేకు, రాయలసీమ రైల్వే ప్రాజెక్టులకు రాష్ట్ర వాటా నిధులు విడుదల చేయాలని, వివేకా హత్య కేసులో సూత్రధారులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని, కడప స్టీల్ ఫ్యాక్టరీకి నిధులు కేటాయించి ఓబుళాపురం మైన్స్‌ను అనుబంధ పరచాలని డిక్లరేషన్‌లో పొందు పరిచారు. ఉద్యానవన పంటలకు గిట్టుబాటు ధర, డ్రిప్ పరికరాలకు రాయితీ పునరుద్ధరణ, పరిశ్రమల మూసివేత కుట్రలను నిలుపుదల చేయటం, వివిధ ధార్మిక సంస్థల భూముల పరిరక్షణ, ముంపు రైతులకు పరిహారం చెల్లింపు చేపట్టాల్సిన అవసరముంది. ప్రస్తుత ప్రభుత్వం రాయలసీమకు చేస్తున్న ద్రోహాన్ని డిక్లరేషన్లో దుయ్యబట్టారు.

WATCH

LISTEN

# ప్రజావాణి

చైతన్యరథం
https://www.telugudesam.org/



వైసిపి ప్రభుత్వం మూడున్నరేళ్లలో అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చింది. మద్యపాన నిషేధమంటూ అధికారంలోకి వచ్చి ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారు.

- జి.వి.ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే

## ఏమన్నారంటే



### వైసిపి డైవర్షన్ పాలిటిక్స్: భూమా అఖిలప్రియ

టిడిపిని ఎదుర్కొనలేకే వైసిపి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ విమర్శించారు. సీమలో ప్రజల మధ్య చిచ్చుపెట్టడానికి 'సీమ గర్జన' అనే కార్యక్రమం తలపెట్టిందన్నారు. మిగిలిన ప్రాంతాలతో పోల్చుకుంటే ఎక్కువగా నష్టపోయిన ప్రాంతం రాయలసీమేనన్నారు. అలాంటి సీమలో సర్పంచ్, ఎక్కువ మంది ఎమ్మెల్యే, మంత్రులు, ఉప ముఖ్యమంత్రులున్నా అభివృద్ధి చెందకపోవడం సిగ్గుచేటన్నారు. మూడు రాజధానులు కావాలని ఎవరూ అడగడం లేదని, కేవలం వైసిపి నేతలే అడుగుతున్నారన్నారు. వైసిపి చేస్తున్న కార్యక్రమాలు సీమ మీద ప్రేమతో కాదని కేవలం చిచ్చు పెట్టడానికే అన్నారు.



### స్కిల్ డెవలప్‌మెంట్‌పై విషప్రచారం: పట్టాభి

స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాల్లో రూ.240 కోట్ల అవినీతి జరిగిందని వైసీపీ నేతలు విషప్రచారం చేస్తున్నారని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా 2020 మార్చినాటికి 2 లక్షల మందికిపైగా యువత శిక్షణ పొంది, 64 వేల మందికి ఉద్యోగాలు పొందారన్నారు. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో కూడా శిక్షణ కేంద్రం ఏర్పాటైందన్నారు. గతేడాది ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సీఐడీ ఒక్క ఆరోపణ కూడా రుజువు చేయలేకపోయిందని చెప్పారు.



### బడుగుల అణిచివేతే జగన్ లక్ష్యం: కొల్లు రవీంద్ర

బడుగు, బలహీన వర్గాలను పూర్తిగా అణిచి వేయడమే జగన్ లక్ష్యంలా కనిపిస్తుందని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 700 మండలాలలో 'ఇదేం ఖర్మ మన బిసి'లకు కార్యక్రమం జరుగుతోందన్నారు. ప్రభుత్వ అన్యాయాన్ని ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడం, దాడులు చేయడం, హత్యలు చేయడం, దాదాపు 26 మంది బిసిలను పొట్టనబెట్టుకున్నారని ధ్వజమెత్తారు. జగన్ పూర్తిగా సామాజిక న్యాయాన్ని విస్మరించారన్నారు. ఏమి అభివృద్ధి చేసారని 'జయహో బిసి' కార్యక్రమం పెట్టారని ప్రశ్నించారు.



### బిసిలకు రాజకీయ ప్రాధాన్యం ఇచ్చింది ఎన్టీఆరే: కొనకళ్ల

బిసిలకు రాజకీయ ప్రాధాన్యం ఇచ్చింది ఎన్టీఆరేనని మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ అన్నారు. బిసిలు అభివృద్ధి చెందాలంటే ఉద్యోగావకాశాలు ఇప్పించాలి లేదా స్వయం ఉపాధి కల్పించాలని ఆయన అన్నారు. రాజకీయంగా అన్ని రంగాల్లో బిసిలు రాణించారంటే కేవలం తెలుగుదేశం వల్లే అని అన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత బిసిల పతనం ప్రారంభమైందని తెలిపారు. బిసి కార్పొరేషన్లకు దక్కాల్సిన నిధులన్నీ దారి మళ్లించి తీరని ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు హయాంలో బిసిలకు ప్రత్యేకమైన కోటా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.

## ఇదేం ఖర్మ



LISTEN

కర్నూలు జిల్లా శివపురం-సంగమేశ్వరం ఎత్తిపోతల పథకం కాలువలు సరిగా లేకపోవడంతో రైతులు పొలాలకు నీరందించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



LISTEN

నెల్లూరు జిల్లా వెలిగండ్లలో సచివాలయానికి వెళ్లాలంటే అవస్థలు తప్పడం లేదు. రోడ్డు అభివృద్ధి చేయాలని స్థానికులు రెండేళ్లుగా కోరుతూనే ఉన్నారు.

# వలసెల్లిపోతున్నారు

## ఉపాధి చూపని ప్రభుత్వం

### గాల్లో హామీలు



వలసలకు అడ్డుకట్టవేస్తామని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నట్లు, తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సుభిక్షింగా ఉన్నట్లు ప్రభుత్వం గొప్పలు చెప్పకుంటోంది. కానీ చేయడానికి పనుల్లేక, సాగుకు సదుపాయాల్లేక రైతులు, రైతు కూలీలు, వ్యవసాయ కూలీలు ఊరుకాని ఊరుకు బతుకుదెరువు కోసం వలసబాట పడుతున్నారు. కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో వలసలతో ఊళ్లన్నీ ఖాళీ అవుతున్నాయి. ఏ గడపకి వెళ్లినా తాళాలే దర్శనమిస్తున్నాయి. ఇంటి వద్ద వృద్ధులను కాపలా పెట్టి పొట్టకూటి కోసం సుదూర ప్రాంతాలకు వలస వెళుతున్నారు. అతివృష్టి, అనావృష్టితో వరుస కరువులు రైతులు, వ్యవసాయ కూలీలకు పనులు లేకుండా చేస్తున్నాయి. పంటలకు పెట్టిన పెట్టుబడులు రావడం లేదు. ఇక చేయగలిగేది లేక ప్రజలు వలసబాట పడుతున్నారు. రోజూ వందలాది మంది మూట ముల్లె సర్దుకుని వెళ్లిపోతున్నారు. గ్రామాలు కళతప్పి బోసిగా మారాయి. వలసలు నివారించాలంటే స్థానికంగా ఉపాధి పనులు పుష్కలంగా ఉండాలి. ఉపాధి పనులు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. చేసిన పనికి ప్రభుత్వం సకాలంలో కూలి డబ్బులు ఇవ్వడం లేదని వాపోతున్నారు.




చైతన్యరథం
https://www.telugudesam.org/

# ఆరోగ్యం

జలుబు బాగా చేసినప్పుడు గ్లాసు గోరువెచ్చని నీటిలో కొంచెం నిమ్మరసం పిండి, అందులో చెంచాడు తేనె కలిపి తీసుకుంటే జలుబు త్వరగా తగ్గుతుంది. ఈ పానీయాన్ని రెండు గంటలకు ఒకసారి చొప్పున తీసుకోవటం మంచిది.



## ఇలా గాలి పీలిస్తే హైపర్ టెన్షన్ కంట్రోల్ చేయొచ్చు



ప్రస్తుతం చాలామంది ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల్లో హైపర్ టెన్షన్ ఒకటి. దీన్ని సైలెంట్ కిల్లర్ అని కూడా అంటారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా మరణాలకు హైబీపీ కారణమవుతోందని అధ్యయనాలు చెబుతున్నాయి. నిశ్చల జీవనశైలి, చెడు ఆహార అలవాట్లు, ఊబకాయం, నిద్రలేమి, ఉప్పు ఎక్కువగా తీసుకోవడం, శారీరక శ్రమ లేకపోవడం, ఒత్తిడి, గర్భ నిరోధక మాత్రలు, పెయిన్ కిల్లర్స్ ఎక్కువగా వాడడం వల్ల హైపర్ టెన్షన్ వచ్చే ప్రమాదం ఉంది. హైబీపీని కంట్రోల్‌లో ఉంచకపోతే చాలా ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

జీవనశైలి మార్పులు చేసుకుని, మంచి డైట్ ఫాలో అయితే హైపర్ టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. బ్రీతింగ్ టెక్నిక్‌తోనూ హైపర్ టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చని అంటున్నారు. రోజూ 30 డీప్‌బ్రీత్ తీసుకుంటే, హై బ్లడ్‌ప్రెజర్ కంట్రోల్‌లో ఉంటుందని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి. ఐదు నిమిషాలు బ్రీతింగ్ వర్కవుట్ చేస్తే గుండె ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని, రోజూ డీప్ బ్రీథింగ్ ఫాలో అయితే రెండు వారాల్లో మార్పులు వస్తాయని నిపుణులు చెబుతున్నారు.

### ఆరోగ్య చిట్కాలు

**1** ఉదయాన్నే టీ తాగితే అజీర్ణం, గుండెల్లో మంట కలుగుతుంది. టీలోని కెఫీన్ మూత్ర విసర్జన స్వభావం కలిగి ఉంటుంది. కాబట్టి టీ తాగే ముందు ఓ గ్లాసు నీరు తాగడం మంచిది.



**2** జుట్టు రాలడం, చుండ్రులాంటి సమస్యలకు వేప ఔషధంలా పనిచేస్తుంది. వేపలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలు అపారం. ఇక చుండ్రు ఉండదు.



**3** నిద్రించే ముందు ఆహారపు అలవాట్లను సరిచేసుకోవడంతో పాటు రోజూ తగినంత నీరు తీసుకోవడం, వ్యాయామం చేయడం ద్వారా కుంగుబాటు సమస్యలనూ అధిగమించి చక్కటి నిద్రను సొంతం చేసుకోవచ్చు.

### హెల్ప్ డెస్క్

## పసిపిల్లలకు పోషకాలు సమృద్ధిగా అందాలంటే ఈ ఆహారం తప్పనిసరి

బేబికి పాలు పట్టడం అనేది ఒక ప్రధానమైన పని. శిశువు కడుపులో ఉన్నప్పుడు మాత్రమే కాదు, పుట్టిన తర్వాత కూడా కొన్ని నెలలు తల్లితీసుకొనే న్యూట్రీషియన్స్ మీద ఆధారపడి ఉంటుంది. కాబట్టి, కొత్తగా తల్లైన వారు, ముఖ్యంగా పిల్లలకు తల్లిపాలను పట్టే వారు, తినే ఆహారం మీద తగినంత శ్రద్ధ కలిగి ఉండాలి. కొన్ని ఆహార నియమాలు పాటిస్తే బిడ్డకు పాలు సమృద్ధిగా అందడమే కాకుండా, పోషకాలు కూడా పుష్కలంగా అందుతాయి. ముఖ్యంగా బాలింతలు తీసుకునే ఆహారంలో గుడ్లు, నట్స్, ఆలివ్ ఆయిల్ వంటివి ఎక్కువగా తీసుకోవాలి. ఇవి తల్లి, బిడ్డ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ప్రొటీన్లు పుష్కలంగా ఉండే నట్స్, మీట్, ఫిష్, ఎగ్స్, డైరీ ప్రొడక్ట్స్, తృణధ్యాన్యాలు ఎక్కువగా తీసుకోవాలి. ఒక కప్పు బ్రెస్ట్ మిల్క్‌లో 11 గ్రాముల కొవ్వు పదార్థాలు ఉంటాయి. పోషకాలన్నీ 3 నుంచి 5 శాతం వరకు బ్రెస్ట్ మిల్క్ ద్వారానే బిడ్డకు అందుతాయి.

## రుచితో పాటే ఇమ్యూనిటీ
### ఉసిరి తేనీరుతో పోషకాలు పుష్కలం



చలిగాలులు ఒంటిని చుట్టేస్తుంటే పొగలు కక్కే చాయ్ గొంతులో పడితే ఆ స్వర్గమే వేరు. అందుకే టీకి మరేదీ సాటిరాదు. అయితే కొందరు గంటకోసారి టీ తాగుతుంటారు. అలా పదేపదే తాగే బదులు చేసిన వ్యాధినిరోధక శక్తిని పెంచే తేయాకు, ఉసిరి టీ ఓసారి టేస్ట్ చేసి చూడండి.

కావాల్సినవి: నీళ్లు-మూడు కప్పులు, ఎండు ఉసిరిపొడి-చెంచా, అల్లం చూర్ణం-పావు చెంచా, పుదీనా ఆకులు-గుప్పెడు

తయారీ: ఓ గిన్నెలోకి నీళ్లు తీసుకుని పొయ్యిమీద పెట్టాలి. అందులో ఉసిరిపొడి, అల్లం చూర్ణం వేసి మరిగించాలి. కాసేపయ్యాక శుభ్రంగా కడిగిపెట్టుకున్న పుదీనా ఆకుల్నీ వేర్చి మరిగించాలి. తర్వాత గ్లాసులోకి వడకట్టుకుంటే సరి.

ప్రయోజనం: ఆయుర్వేద శాస్త్రంలో సూపర్ ఫుడ్‌గా పిలిచే వాటిల్లో ఉసిరి కూడా ఒకటి. ఇందులో ఐరన్, విటమిన్ సి, కార్బొహైడ్రేట్‌లు, ఫాస్పరస్, ఫైబర్, క్యాల్షియం, ప్రొటీన్ వంటి ముఖ్యమైన పోషకాలెన్నో పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటు, మధుమేహం వంటి రుగ్మతలను నియంత్రించడమే కాకుండా శరీరంలో వ్యాధినిరోధక శక్తిని పెంచుతాయి.



చైతన్యరథం
https://www.telugudesam.org/

రాష్ట్ర ప్రభుత్వాలు ముసాయిదా చేసే బిల్లుపై వెంటనే సంతకం చేసి ఆమోదించాలనే నియమం ఎక్కడా లేదు. ప్రతీ బిల్లు క్షుణ్ణంగా పరిశీలిస్తాం. తుది నిర్ణయం గవర్నర్‌దే.

-తమిళిసై, తెలంగాణ, పుదుచ్చేరి రాష్ట్రాల గవర్నర్





# గుజరాత్‌లో బీజేపీ జోరు ఎగ్జిట్ పోల్స్ వెల్లడి

గుజరాత్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో బీజేపీకి 128 నుంచి 148 స్థానాలు దక్కవచ్చని రిపబ్లిక్ భారత్ పి మార్క్ అంచనా వేశాయి. కాంగ్రెస్ పార్టీకి 30 నుంచి 42 స్థానాలు దక్కవచ్చని, ఆప్‌కు 2 నుంచి 10 స్థానాలు దక్కవచ్చని అంచనా వేశాయి. 48 శాతం ఓటింగ్‌తో బీజేపీ ఏడోసారి అధికారంలోకి రాబోతోందని తెలిపాయి ఇవి ఎగ్జిట్ పోల్స్ మాత్రమే. వాస్తవ ఫలితాలు ఈ నెల 8న వెలువడతాయి. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ దుమ్మురేపబోతోందని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయి. 250 వార్డులకు గాను ఆప్ 149 నుంచి 171 వార్డులు గెలుచుకునే అవకాశం ఉందని ఇండియా టుడే యాక్సిస్ మై ఇండియా ఎగ్జిట్ పోల్ వెల్లడించింది. భారతీయ జనతా పార్టీకి 69 నుంచి 91 సీట్లు దక్కే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి. కాంగ్రెస్ పార్టీ దారుణంగా చతికిలపడింది. 3 నుంచి 7 స్థానాలు దక్కే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్స్ తెలిపాయి. ఇతరులు 5 నుంచి 9 వార్డుల్లో గెలిచే అవకాశం ఉందని ఎగ్జిట్ పోల్స్‌లో తేలింది. వాస్తవ ఫలితాలు ఈ నెల 7న విడుదల అవుతాయి. ఈ నెల 4న జరిగిన ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 50 శాతానికి పైగా పోలింగ్ నమోదైంది. గత ఎంసీడీ ఎన్నికల్లో 21 శాతం ఓటింగ్ సాధించిన కాంగ్రెస్ ఈ సారి కూడా అదృష్టాన్ని పరీక్షించుకోనుంది.

చర్యలు

## ఆన్‌లైన్ గేమ్‌ల నియంత్రణకు ప్రభుత్వం కసరత్తు

డ్రీమ్11, రమ్మీ వంటి అన్ని రకాల రియల్ మనీ ఆన్‌లైన్ గేమ్‌లను నియంత్రించాలని కేంద్రం యోచిస్తోంది. నైపుణ్యం-ఆధారిత, అవకాశం ఆధారిత గేమ్‌ల మధ్య వ్యత్యాసం అస్పష్టంగా ఉంది. దాని స్వభావంతో సంబంధం లేకుండా నియంత్రించే చర్యలకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఆత్మహత్యలకు దారితీస్తున్న గేమ్‌లపై ప్రభుత్వం ఆందోళన చెందుతోంది.




దిగ్విజయంగా

## జైసల్మేర్‌లో పరాక్రమ్ దివస్

లాంగేవాలా యుద్ధంలో పాకిస్థాన్‌పై భారత్ విజయం సాధించి 51 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజస్థాన్‌లోని జైసల్మేర్ మిలిటరీ స్టేషన్‌లో సోమవారం పరాక్రమ్ దివస్ నిర్వహించారు. బ్యాండ్ డిస్‌ప్లే, మోటార్‌సైకిల్ స్టంట్‌లు, మార్షల్ ఆర్ట్స్ వంటి కార్యక్రమాలు నిర్వహించారు.




ఆందోళన

## ఢిల్లీ హోటల్‌లో అగ్నిప్రమాదం

ఢిల్లీలోని కర్కర్దూమా ప్రాంతంలోని ఓ హెూటల్ మూడో అంతస్తులో మంటలు చెలరేగాయి. మంటలను అదుపు చేసేందుకు తొమ్మిది అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలికి చేరుకున్నాయి. సోమవారం ఉదయం 9:12 గంటలకు అగ్నిప్రమాదం సమాచారం అందింది. కారణాలు ఇంకా తెలియరాలేదని, ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని సమాచారం.

దారుణం

## ఢిల్లీలో పేక మేడలా కూలిపోయిన నాలుగు అంతస్తుల భవనం



దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం ఉదయం ఓ భవనం పేకమేడలా కుప్పకూలిపోయింది. ఉత్తర ఢిల్లీలోని శాస్త్రీనగర్‌లో నాలుగు అంతస్తుల భవనం ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో స్థానికులు భయంతో పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్న ఢిల్లీ పోలీసు, అగ్ని మాపక విభాగాలు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడిన వారిని అంబులెన్స్ సాయంతో స్థానిక ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదాన్ని గ్రహించి ముందుగానే భవనాన్ని ఖాళీ చేయించటం వల్ల ప్రాణ నష్టం జరగలేదని అధికారులు తెలిపారు. భవనాన్ని కూల్చాలని గతంలోనే నోటీసులు ఇచ్చినట్లు పేర్కొన్నారు.

పరిణతి

## జోడో యాత్ర ఎన్నో కొత్త అనుభవాలను నేర్పుతుంది

రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో యాత్ర మధ్యప్రదేశ్ నుంచి కాంగ్రెస్ పాలిత రాజస్థాన్‌లోకి ప్రవేశించింది. ఈ యాత్ర తనకెన్నో కొత్తకొత్త అనుభవాలను నేర్పుతోందని, విమానంలో, హెలికాప్టర్లో లేదా ఏదైనా వాహనంలో ప్రయాణిస్తున్నప్పుడు నేర్చుకోలేని విషయాలను ఈ యాత్ర బోధిస్తోందని రాహుల్ గాంధీ అన్నారు. ఝులావర్‌లో పార్టీ కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. రాహుల్‌కు రాజస్థాన్ ముఖ్య మంత్రి అశోక్ గెహ్లాట్, మాజీ ఉపముఖ్యమంత్రి సచిన్ పైలట్ స్వాగతం పలికారు.

# ప్రపంచం



ప్రపంచవ్యాప్తంగా 90 శాతం మందికి కరోనా వైరస్‌ను ఎదుర్కొనే ఇమ్యూనిటీ వచ్చింది. కరోనా మహమ్మారి ముగింపు దశకు వచ్చినట్లే. కానీ, పూర్తిగా తొలగిపోలేదు.
-టెడ్రోస్ అథనోమ్, డబ్ల్యూహెచ్‌వో డైరెక్టర్ జనరల్



LISTEN




అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రం టాంపా నగరంలో జరిగిన ఎన్టీఆర్ శతజయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రవాసాంధ్రులు

# ఏపీకి రావాలంటేనే భయపడుతున్నారు : కోమటి

వైసీపీ అరాచకాలకు భయపడి పరిశ్రమలు తరలిపోతున్నాయని యుఎస్ఏ ఎన్నారై టీడీపీ అధ్యక్షులు కోమటి జయరాం ధ్వజమెత్తారు. అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రం టాంపా నగరంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జయరాం అధ్యక్షత వహించి మాట్లాడుతూ జగన్‌ను తోబుట్టువులే ఆయనను దోషిగా ప్రజల ముందు నిలబెట్టారని అన్నారు. ఏపీ పాలకులపై నమ్మకం లేక, వివేకా హత్యకేసును సుప్రీంకోర్టు వేరే రాష్ట్రానికి బదిలీ చేయడం సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్రంలో ప్రవాసాంధ్రులు సైతం పెట్టుబడులు పెట్టడానికి భయపడుతున్నారన్నారు. ఈ పరిణామాలన్నింటికీ నైతిక బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు సభలకు జనం పోటెత్తడంతో జగన్ భయపడుతున్నారు. టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ మాట్లాడూతూ బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఆయనకు భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామన్నారు. తానా మాజీ అధ్యక్షులు సతీష్ వేమన మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో ఇతర రాష్ట్రాలతో అభివృద్ధిలో పోటీపడిన ఏపీ, ఇప్పుడు జూద కేంద్రాల ఏర్పాటులో పోటీ పడుతోందని, ఉద్యోగ, ఉపాధి లభించక యువత తీవ్రంగా నష్టపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మన్నవ సుబ్బారావు కూడా పాల్గొన్నారు.

సాధించారు!

## క్షేమంగా భూమి మీదకు వచ్చిన చైనా వ్యోమగాములు

టియాంగాంగ్ అంతరిక్ష కేంద్రం ప్రతిపాదించిన ఆరు నెలల మిషన్‌ను పూర్తి చేసిన తర్వాత ముగ్గురు చైనా వ్యోమగాములు భూమి మీదకు క్షేమంగా తిరిగి వచ్చారు. కమాండర్ చెన్‌డాంగ్, వ్యోమగాములు లియు యాంగ్, కైజుజే ఉత్తర చైనాలోని గోబీ ఎడారిలోని క్యాప్సూల్‌లో దిగారు.



హెచ్చరిక

### ఇరాన్‌లో నలుగురికి ఉరి

ఇజ్రాయెల్‌కు చెందిన ఇంటెలిజెన్స్ ఏజెన్సీ మొస్సాద్‌లో పని చేస్తున్నారనే ఆరోపణలపై నలుగురిని ఇరాన్ ఉరితీసింది. మరో ముగ్గురికి దీర్ఘకాల జైలుశిక్ష విధించినట్టు ప్రభుత్వ అధికార వార్తా సంస్థ ఇర్నా (ఐఆర్ఎన్ఏ) ప్రకటించింది. ఉరి నుంచి బయటపడిన ముగ్గురికి ఐదు నుంచి పదేళ్ల కారాగార శిక్ష విధించారని తెలిపింది. గూఢచర్యానికి పాల్పడుతున్నారని ఇరాన్, ఇజ్రాయెల్ దేశాలు పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నాయి.

### జోహన్నెస్‌బర్గ్‌లో వరదలు

దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లోని జుక్స్‌కీ నది వెంబడి ఉన్న చర్చి ప్రాంతంలో సంభవించిన ఆకస్మిక వరదల్లో తొమ్మిది మంది మరణించారు. ఎనిమిది మంది ఆచూకీ తెలియరాలేదు. మొత్తం ఏడుగురి మృతదేహాలను రెస్క్యూ అధికారులు గుర్తించారు. నది వెంబడి పూజలు నిర్వహించడం వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు చెబుతు న్నారు. ఎవరూ పూజలు చేయొద్దని నివాసితులను అధికారులు హెచ్చరించారు.



రష్యా-ఉక్రెయిన్ యుద్ధ నివారణలో దౌత్య పరిష్కారం సాధ్యం కాదని నోబెల్ శాంతి బహుమతి గ్రహీత ఇరినా షెర్బకోవా అభిప్రాయపడ్డారు. రష్యన్ హక్కుల సంస్థ మెమోరియల్ సహ వ్యవస్థాపకుల్లో ఒకరైన ఆమె హాంబర్గ్‌లో మాట్లాడారు. పుతిన్ పాలనలో దౌత్య పరిష్కారం లభించే అవకాశం లేదని విశ్వసిస్తున్నానన్నారు.

సూటి..ప్రశ్న

## ఫ్రెంచ్ అధ్యక్షుడు మాక్రాన్ సూచనపై ఉక్రెయిన్ ఆగ్రహం

ఉక్రెయిన్‌పై యుద్ధాన్ని ముగించడానికి చర్చలకు మాస్కో అంగీకరిస్తే రష్యా భద్రతా హామీల అవసరాన్ని పశ్చిమ దేశాలు పరిగణనలోకి తీసుకోవాలని ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ చేసిన సూచనపై ఉక్రెయిన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. కిల్లర్ రాజ్యానికి భద్రత కల్పించాలని అనుకుంటున్నారా? అని ఉక్రెయిన్ కార్యదర్శి ఒలెక్సీ ప్రశ్నించారు. రష్యా నుంచి ప్రపంచానికి భద్రత అవసరమని ఆయన అన్నారు.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/

విభిన్న చిత్రాలు నిర్మించాలనే ఉద్దేశంతో వాల్ పోస్టర్ సినిమా బ్యానర్ మొదలు పెట్టినప్పుడు.. ఇలాంటి సినిమాలు ఎవరు చూస్తారు?, ఇలాంటివి చేస్తే వర్కౌట్ అవుతుందా? అని ఎంతోమంది నన్ను భయపెట్టారు.

– నాని, సినీ నటుడు









**12**

బాలకృష్ణ హీరోగా నటించిన 'వీరసింహారెడ్డి' చిత్రాన్ని జనవరి 12న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు ఆ చిత్ర వర్గాలు అధికారికంగా ప్రకటించాయి.

## చిత్ర నిర్మాణంలోకి అడుగుపెడుతున్న కీర్తి సురేశ్?

కీర్తి సురేశ్ చిత్ర నిర్మాణంలోకి అడుగు పెడుతోందన్న సరికొత్త ప్రచారం సినీ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ప్రస్తుతం చిరంజీవితో కలిసి 'భోళాశంకర్', నానితో కలిసి 'దసరా' సినిమాల్లో నటిస్తూ, చేతినిండా సినిమాలతో బిజీబిజీగా గడుపుతోంది. కథానాయికగా ఇన్ని సినిమాలు చేస్తున్న కీర్తి ఇప్పుడు కొత్త అడుగులు వేసే సాహసం చేస్తుందా అనేదే ప్రశ్న. ఆమె సన్నిహితులు మాత్రం నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలేవీ లేవంటున్నారు. ఒకవేళ ఈ ఆలోచన వస్తే చిత్ర నిర్మాణం ఆమెకి కొత్తేమీ కాదంటున్నారు. కీర్తి మాత్రం కథల కోసం అన్వేషణ సాగిస్తున్నట్టు తెలుస్తోంది. కీర్తి తండ్రి సురేశ్ కుమార్ మలయాళంలో పలు చిత్రాలు నిర్మించారు. మరి భవిష్యత్తులో తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ చిత్ర నిర్మాణంలోనూ ఓ చేయి వేస్తారేమో చూడాలి.

## ఇంటెన్సిటీ ఉన్న యాక్టర్ మహేష్: విజయేంద్ర ప్రసాద్

ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో యాక్షన్, అడ్వెంచర్ కథలో మహేశ్‌బాబు నటించనున్నారు. ఆఫ్రికా అడవుల నేపథ్యంలో సాగే ఈ సినిమా కథను విజయేంద్ర ప్రసాద్ సిద్ధం చేస్తున్నారు. తాజాగా ఆయన మహేశ్‌ను ఉద్దేశిస్తూ కొన్ని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "మహేశ్‌బాబు ఇంటెన్సిటీ ఉన్న యాక్టర్. ఎన్నో రోజుల నుంచి రాజమౌళి ఇలాంటి సాహసోపేతమైన కథను తెరకెక్కించాలని అనుకుంటున్నాడు. ఈ కథకు మహేశ్ సరిగ్గా సరిపోతాడని ఎంపిక చేసుకున్నాడు. ఈ చిత్ర షూటింగ్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఎన్నో ప్రదేశాల్లో చిత్రీకరించాలని అనుకుంటున్నాం. వచ్చే ఏడాది జూన్ నాటికి షూటింగ్ ప్రారంభించనున్నాం" అని అన్నారు.

# క్రీడలు

భారత్, బంగ్లాదేశ్ మధ్య 2వ వన్డే మ్యాచ్ డిసెంబర్ 7న జరగనుంది.



## ఫిఫా వరల్డ్‌కప్ ఎవరు గెలుస్తారో చెప్పేసిన మెస్సీ

ఫిఫా వరల్డ్‌కప్ 2022లో ట్రోఫీ గెలిచే అవకాశం ఉన్న టీమ్స్ ఏవో అంచనా వేశాడు అర్జెంటీనా స్టార్ లియోనెల్ మెస్సీ. ప్రీక్వార్టర్‌ఫైనల్ మ్యాచ్ ముగిసిన తర్వాత మెస్సీ మీడియాతో మాట్లాడాడు. "కామెరూన్ చేతుల్లో ఓడినా బ్రెజిల్ ఇప్పటికీ ఫేవరెట్స్‌లో ఒకటి. ఫ్రాన్స్, స్పెయిన్‌నూ తక్కువ అంచనా వేయలేం. వాళ్ల నుంచి బాల్‌ను దూరంగా తీసుకెళ్లడం కష్టం. స్పెయిన్ టీమ్ బాల్‌ను ఎక్కువ సేపు తమ నియంత్రణలో ఉంచుకుంటారు. వాళ్లను ఓడించడం కష్టం" అని మెస్సీ చెప్పాడు.

### నేటి మ్యాచ్‌లు

ఇండియా A x బంగ్లాదేశ్ A

(ఉ.9.00 నుంచి)

# చేజేతులా జారవిడిచారు

## ఆ క్యాచ్ పట్టుంటే భారత్ గెలిచేది



ఢాకా వేదికగా బంగ్లాదేశ్‌తో ఉత్కంఠభరితంగా జరిగిన మొదటి వన్డేలో భారత జట్టు అనూహ్యంగా ఓటమి పాలైంది. దాదాపు విజయం ఖాయమైన వేళ ఒక్క క్యాచ్ జారవిడిచి మ్యాచ్ చేజార్చుకుంది. దీంతో బంగ్లాదేశ్ జట్టు 1 వికెట్ తేడాతో టీమిండియాపై విజయం సాధించింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ అద్భుతంగా ఆడిందని చెప్పుకోవడానికి బదులు భారత జట్టే తమ పేలవమైన ఫీల్డింగ్‌తో ఆతిథ్య జట్టుని గెలిపించిందని చెప్పుకోవచ్చు. ఓ వైపు విరాట్ కోహ్లి అద్భుత క్యాచ్‌తో బంగ్లా ఆల్‌రౌండర్‌ను పెవిలియన్‌కు పంపించినా.. మరోవైపు మిగతా ఆటగాళ్లు మాత్రం ఫీల్డింగ్‌లో పూర్తిగా నిరాశపరిచారు. క్యాచ్‌లు జారవిడడంతో పాటు ఓవర్‌త్రోలతో చేజేతులా మ్యాచ్‌ను ప్రత్యర్థికి అప్పగించారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా టాప్ ఆర్డర్ బ్యాట్స్‌మెన్ విఫలమయ్యారు. అయితే 5వ నంబర్‌లో బ్యాటింగ్ చేసిన కేఎల్ రాహుల్ 70 బంతుల్లో 73 పరుగులు చేయడంతో టీమిండియా 186 పరుగుల గౌరవప్రదమైన స్కోరు చేసింది. 187 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ 39 ఓవర్లలో 136 పరుగులకే 9 వికెట్లు కోల్పోయి ఓటమి అంచున నిలిచింది. అయితే ఎప్పటిలాగే భారత్ డెత్ బౌలింగ్‌లో డొల్లతనం మరో సరి బయటపడింది. చివరి వికెట్ తీసేందుకు భారత బౌలర్లు ఆపసోపాలు పడ్డారు. దీనికితోడు ఫీల్డింగ్ వైఫల్యం ఆతిథ్య జట్టుకు బాగా కలిసొచ్చింది. భారత్ విజయానికి ఒక వికెట్ అవసరమైన సమయంలో మెహదీ హసన్ మిరాజ్ ఇచ్చిన క్యాచ్‌ను రాహుల్ అందుకున్నట్లే అందుకుని వదిలేశాడు. ఆ అవకాశాన్ని అందిపుచ్చుకున్న మెహదీ హసన్ బంగ్లాదేశ్ జట్టుకు విజయాన్ని అందించాడు. కేఎల్ రాహుల్ ఆ క్యాచ్ పట్టి ఉంటే టీమ్ ఇండియా 31 పరుగుల తేడాతో గెలిచి ఉండేది.



కర్నూలులో న్యాయ రాజధాని అంటూ వైసీపీ రాయలసీమ గర్జన డ్రామా ఆడుతోంది. విభజన రాజకీయాలు చేస్తోంది. జగన్ ప్రభుత్వ వైఖరితో పరిశ్రమలు పక్క రాష్ట్రానికి పోతున్నాయి.

\- సుగుణమ్మ, మాజీ ఎమ్మెల్యే




# ఇది వైసీపీ గ్రామ సింహాల గర్జన : కాల్వ

"ఇది సీమ గర్జన కాదు, వైసీపీ గ్రామ సింహాల గర్జన. రాయలసీమను అభివృద్ధి చేయొద్దని, హైకోర్టు పెట్టవద్దు అని ఎవరు అడ్డుపడ్డారో చెప్పాలి" అని మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు మండిపడ్డారు. అనంతపురంలో సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ నెల 13 నుంచి రాయలసీమకు జగన్ చేస్తున్న మోసాలను ఎండగట్టే కార్యక్రమం చేపడతామని వెల్లడించారు. చంద్రబాబు యాత్రకు వచ్చిన స్పందన చూసి ఓర్వలేక వైసీపీ నేతలు పెట్టిన వంచన సభ ఇది అని ఎద్దేవా చేశారు. సామాన్యమైన జనం అర్థం చేసుకున్నారు కాబట్టే జగన్ సభకు ఎవరు వెళ్ళలేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ కి సీమ వాసులు తగినబుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.





## రాయలసీమకు ద్రోహం చేస్తూ గర్జన నాటకాలు: దేవినేని

పనులన్నీ ఆపేసి రాయలసీమను ద్రోహం చేస్తూ 'గర్జన'లు అని ముఖ్యమంత్రి జగన్ నాటకాలు ఆడుతున్నాడని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు విమర్శించారు. ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లి మున్సిపాలిటీలో సోమవారం నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హంద్రీనీవా, గాలేరు నగరి పనులు నిలిపివేశారని అన్నారు. రాయలసీమ లిఫ్ట్ పెడుతున్నట్లు కబుర్లు చెప్పి 43 నెలలుగా ఏం పనులు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. అమరావతిలోనే హైకోర్టు ఉంటుందని, కర్నూలు వెళ్లే ఆలోచన లేదని వైసీపీ ప్రభుత్వ తరపు న్యాయవాది సుప్రీం కోర్టులో చెప్పాడని గుర్తు చేశారు. రాయలసీమ సస్యశ్యామలమయ్యే ముచ్చుమర్రి ప్రాజెక్టు నాశనం చేశారని దుయ్యబట్టారు. కియా సంస్థకు నీరు ఇవ్వాలని టీడీపీ హయాంలో పనిచేస్తే, ప్రస్తుత జగన్ ప్రభుత్వంలో ఆ సంస్థ విస్తరణ చేయకుండా పారిపోయే పరిస్థితి తీసుకువచ్చారని అన్నారు. కృష్ణానదిని నమ్ముకొని జీవనం సాగించే ఇసుకరేవులోని పేదలందరికీ పనుల్లేక బయటకు వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫెర్రీ ఇసుకరేవులో పేదల ఇళ్ల జోలికొస్తే హైవే దిగ్బంధిస్తామని హెచ్చరించారు.

### సంక్షిప్తం

#### టీటీడీ న్యూస్

తిరుమలలో శ్రీవారి సర్వదర్శనానికి భక్తులకు 24 గంటల సమయం పడుతోంది. 14 కంపార్టుమెంట్లు నిండిపోయి ఉన్నాయి. 69,640 మంది భక్తులు దర్శించుకున్నారు. 32,967 మంది తలనీలాలు సమర్పించారు.

#### వర్ష సూచన

దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడనం ఏర్పడింది. ఈ నెల 8న తమిళనాడు, పుదుచ్చేరి దగ్గర తీరం దాటే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. అల్పపీడనం ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమల్లో వర్షాలు పడే అవకాశం ఉంది.

#### నిరసన

కడప రాజోలి రిజర్వాయర్ నిర్మాణం కోసం భూములు ఇచ్చిన రైతులు కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. రాజోలి కింద ముంపునకు గురయ్యే పెద్దముడియంలోని 6 గ్రామాల పరిధిలో 9వేల ఎకరాల భూమిని ప్రభుత్వం సేకరించింది. పరిహారం చెల్లించాలని రైతులు డిమాండ్ చేశారు.

### హోదాకై..

మూకుమ్మడి రాజీనామాలకు ఎంపీ రఘురామ కృష్ణరాజు పిలుపునిచ్చారు. ఢిల్లీలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఏపీకి ప్రత్యేక హోదా కోసం అవిశ్వాస తీర్మానం పెట్టి రాజీనామా చేద్దామని వైసీపీ ఎంపీలకు సూచించారు. ఉద్యోగులు కూడా ప్రభుత్వానికి వ్యతిరేకం అయ్యారని, ప్రభుత్వ సలహాదారుల పేరుతో దోచేస్తున్నారని విమర్శించారు.



LISTEN

రాజమహేంద్రవరంలో 'ఇదేం ఖర్మ మన బీసీలకి' కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రదర్శన నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని, పార్టీ శ్రేణులు

నియామకం

## బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా వీరంకి



తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వీరంకి వెంకట గురుమూర్తి, పార్టీ నాయకులు, నందమూరి రామకృష్ణను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ వీర సైన్య కార్యకర్తలకు అభినందనలు అంటూ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి పునరంకితం కావాలని సూచించారు.

ఏపీలో డ్రగ్స్

## డ్రగ్స్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్

స్మగ్లింగ్ ఇన్ ఇండియా' నివేదికలో మిగిలిన రాష్ట్రాల కంటే అత్యధికంగా ఏపీలో డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు కేంద్రం వెల్లడించింది. 2021-22 ఏడాదిలో దేశంలో పట్టుబడిన డ్రగ్స్‌పై కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నివేదికలో ఈ విషయాన్ని పేర్కొంది. ఏపీలో 18,267 కేజీల డ్రగ్స్ సీఆర్పీఎఫ్ స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/



ఢిల్లీలో రాష్ట్రపతి భవన్‌లో సోమవారం ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జీ 20 సదస్సుపై జరిగిన అఖిలపక్ష సమావేశం

# ప్రధాని నోట చంద్రబాబు విజన్



ఢిల్లీలో సోమవారం జరిగిన జి - 20 అఖిలపక్ష సమావేశంలో చంద్రబాబు భవిష్యత్ దార్శనికునిగా మరోసారి ఆవిష్కృతం అయ్యారు. 2047 వ సంవత్సరం నాటికి భారతదేశం ఏ విధంగా వుండాలనే విషయంపై చంద్రబాబు సూచించిన అంశాలను ప్రధాని ఎంతో ఆసక్తిగా విన్నారు. అనంతరం ప్రధాని ప్రసంగంలో సైతం అవే అంశాలను ప్రస్తావించారు. సమావేశం అనంతరం ప్రధాని మోడీ, చంద్రబాబు ఇరువురూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చంద్రబాబునుద్దేశించి ప్రధాని "మీరు బరువు తగ్గినట్లు వున్నారే" అని వ్యాఖ్యానించారు. చంద్రబాబు సైతం ప్రధానిని ఉద్దేశించి అదే రీతిలో నవ్వుతూ మాట్లాడారు.







